# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 8 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 64, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పవన్ ఒక తుఫాన్

**దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు**




**న్యూఢిల్లీ జూన్ 7(నిఘా న్యూస్):** దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత మిగతా2లో..

## ఏపీ సిఎస్‌గా నీరభ్ కుమార్

**పూనం మాలకొండయ్య తదితరుల బదిలీ**



02



# రేపు ప్రధానిగా... మోడీ ప్రమాణ స్వీకారం

## ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించిన రాష్ట్రపతి ముర్ము



## మంత్రివర్గ కూర్పుపై పార్టీ సీనియర్లతో మోడీ కసరత్తు

- రాష్ట్రపతి ముర్ముతో మోడీ భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని వినతి
- ఎన్‌డిఎ నేతగా ఎన్నికైనట్లుగా పత్రం అందచేత
- మూడోసారి ప్రమాణానికి మోడీ సిద్ధం
- కార్యక్రమానికి హాజరు కానున్న విదేశీ ప్రతినిధులు

**న్యూఢిల్లీ జూన్ 7(నిఘా న్యూస్):** ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎన్‌డిఎ భేటీ తరవాత శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తోన్న పార్టీల లేఖలు, కొత్తగా ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి మోదీ అందించారు. ఈ క్రమంలో కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీని రాష్ట్రపతి ఆహ్వానించారు. మోదీకి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఓ జ్ఞాపికను బహూకరించారు. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని, దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని మిగతా2లో..

## ప్రతి పనికి నిర్దిష్ట సమయం

**యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ**

- డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ
- బ్యారేజ్ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
- నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
- అన్నారం మేడిగడ్డ సుందిళ్ల బ్యారేజీల పరిశీలన




**కరీంనగర్ జూన్ 7(నిఘా న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ మిగతా2లో..

## మోడీ పవర్ ఫుల్ నేత : బాబు

**దేశానికి సరైన సమయంలో సరైన నేత దొరికారు**

02





## మోడీని ఆశీర్వదించిన అద్వానీ

02

## నగరంలో ప్రపంచ వరి సదస్సు

**రాష్ట్ర వ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



*హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్): ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని* మిగతా2లో..



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం

నల్గొండ, జూన్7(నిఘా న్యూస్): వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఫలితాన్ని ఆర్వో దాసరి హరిచందన అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారాస అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తన ఓటమిని అంగీకరించారు. సాంకేతికంగా ఓడిపోవచ్చు..కానీ, నైతిక విజయం తనదేనన్నారు. జూన్ 5న ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ శుక్రవారం రాత్రి 10.30 గంటల వరకు కొనసాగింది.

## భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి



**ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన**

**పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం**

**ఎన్‌డిఎ భేటీలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ జూన్ 7(నిఘా న్యూస్):** ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ఢిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో మిగతా2లో..

## ఓడిన నేతలకు రక్షణ లేకుండా పోయింది

**రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు**

**ట్విట్టర్‌లో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆవేదన**



**అమరావతి జూన్ 7 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్ప కూలి పోయాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోషల్ వీరీడియాలో ట్వీట్ చేశారు. చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చింది, టీడీపీ యథేచ్ఛ దాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాంగం మొత్తం నిర్వీర్యం మిగతా2లో..

## పరువు నష్టం కేసులో... రాహుల్‌కు ఊరట

**బెయిల్ మంజూరు చేసిన కర్నాటక కోర్టు**

02



## విషమంగా రామోజీరావు ఆరోగ్య పరిస్థితి

**వెంటిలేటర్‌పై కొనసాగుతున్న వైద్య చికిత్స**

**గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రామోజీరావు**



*హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్): ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. రామోజీరావుకు ప్రస్తుతం వెంటిలేటర్‌పై వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గతంలోనూ ఆయన అనారోగ్యంతో బాధపడద్దారు. వైరల్ ఫీవర్, వెన్నునొప్పి* మిగతా2లో..

## లంచాలు తీసుకోలేదన్న బొత్స

**టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు**

**ప్రకటన విడుదల చేసిన మాజీమంత్రి బొత్స**



**విశాఖపట్నం జూన్ 7(నిఘా న్యూస్):** టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బదిలీల కోసం బొత్స లంచాలు తీసుకున్నారని ఆరోపణలు వస్తున్న అంశంపై ఓ ప్రకటన విడుదల చేశారు. రీష్ట్రంలోని పాఠశాల విద్యా శాఖ పరిధిలో మిగతా2లో..



## బాబు ప్రమాణానికి మోడీ రాక

**ఈనెల 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం**

**మంత్రివర్గ కూర్పుపై బాబు చర్చలు**

**స్పీకర్ పదవి కోసం పలువురు నేతల పోటీ**

02

## ఇక ఎల్ఆర్ఎస్ క్లీయర్

**ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి**

**ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష**

**వివిధ శాఖల అధికారులతో భట్టి సమీక్ష**

02



## పవన్ ఒక తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ మద్దతిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. విజనరీ నాయకుల బాటలో పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 'జనసేన తరఫున మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. మోదీ ప్రధానిగా ఉన్నంత వరకు ఏ దేశానికీ భారత్ తలొగ్గదు. వీరి నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నాం' అని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు. పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

## నగరంలో ప్రపంచ వరి సదస్సు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శావేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా మేధోమథనం జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నారు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తి థాయ్‌లాండ్‌తో సమానమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమది రైతు అనుకూల ప్రభుత్వమని చెప్పారు. వ్యవసాయానికి అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధరకు సేకరిస్తున్నదని వెల్లడించారు. వివిధ పథకాల కింద పౌష్టికాహారం పోర్టిఫికేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు వేల అత్యాధునిక రైస్ మిల్లులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో నీటిపారుదల వనరులు పెరుగుతున్నాయని తెలిపారు.

## విషమంగా రామోజీరావు ఆరోగ్య పరిస్థితి

(మొదటిపేజీ తరువాయి)

ఊపిరితిత్తుల సమస్యలతో ఆయన బాధపడ్డారు. దీంతో రామోజీరావు యశోద ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం డిశ్చార్జి అయ్యారు. 87 ఏళ్ల వయస్సున్న ఆయన ఈనాడు గ్రూప్‌కు చైర్మన్, రామోజీ ఫిల్మ్ సిటీకి యజమాని. 60కి పైగా సినిమాలను సైతం ఆయన నిర్మించారు. దశాబ్దాల తరబడి రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీలో అన్ని భాషల సినిమాల షూటింగులు జరుగుతున్నాయి. రాజకీయాల్లో ఆయనపై ఎన్నో విమర్శలు, వివాదాలు ఉన్నాయి. మార్గదర్శి చిట్ ఫండ్ కేసులో ఆయనను జగన్ ప్రభుత్వం టార్గెట్ చేసిన విషయం తెలిసిందే.

## లంచాలు తీసుకోలేదన్న బొత్స

(మొదటిపేజీ తరువాయి)

గతంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం, దరిమిలా దానిపై ఆరోపణలతో పత్రికలు వార్తాంశాలు ప్రచురించాయన్నారు. తనపై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తూ ప్రచురితమైన వార్తాంశాలు పూర్తిగా అవాస్తవం, అభూత కల్పనలతో నా వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదని చెప్పుకొచ్చారు. ఎన్నికలకు ముందు నుంచీ కూడా ఇవే ఆరోపణలతో అనేక సార్లు వార్తలు ప్రచురించాయని గుర్తు చేశారు. అప్పుడే ఖండించిన విషయాలను వీరికు గుర్తు చేస్తున్నాను.ఇప్పుడు మరోసారి ఖండిస్తున్నాను, గర్హిస్తున్నానన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు తమ ఆరోగ్య, కుటుంబ ఇతరత్రా ఇబ్బందులు, వివిధ వ్యక్తిగత సమస్యల రీత్యా బదిలీలు కోరుకుంటూ అర్జీ పెట్టుకోవడం జరిగింది. వాటిని పూర్తి పారదర్శకంగా పరిశీలించి క్షేత్ర స్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న తరువాతనే అప్పట్లో నిర్ణయం తీసుకోవడమైందన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఈ బదిలీలు నిలిపేయాల్సిందిగా సంబంధిత అధికారులను తానే స్వయంగా కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వస్తున్నందున ఈ విషయంలో వారు తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చు. బదిలీల కోసం అర్జీచేసుకున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకుంటారా లేదా అన్నది కొత్త ప్రభుత్వం ఇష్టం. వాస్తవాలు ఇలా ఉంటే బదిలీల కోసం లంచాలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అలాంటి తప్పుడు పనులు చేయాల్సిన అగత్యం, అవసరం మాకు లేవని చెప్పుకొచ్చారు. దాదాపుగా పదిహేను వందల మంది ఉపాధ్యాయులకు ఎన్నికలకు ముందు బదిలీలు చేపట్టారు. వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున నగదు తీసుకన్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ ఓడిపోవడంతో మంత్రిగా బొత్స పదవి కూడా పోయింది.

## ఏపీ సిఎస్‌గా నీరభ్ కుమార్

**అమరావతి జూన్ 7(నిఘా న్యూస్):** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి నీరభ్ కుమార్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1987 బ్యాచ్‌కు చెందిన ఆయన.. ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు సీఎస్‌గా ఉన్న కె.ఎస్.జవహర్‌రెడ్డి గురువారం సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో నూతన సీఎస్ నియామకం జరిగింది. కొత్త సీఎస్ నియామకం జరిగినందున జవహర్‌రెడ్డిని బదిలీ చేశారు. ఆ వెంటనే ఆయన బాధ్యతలు కూడా స్వీకరించారు. బుధవారం తెదేపా అధినేత చంద్రబాబును నీరభ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎంవోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. పూనం మాలకొండయ్య, రేవు ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తా ఈ ముగ్గురు ఐఏఎస్ అధికారులు జీఏడీకి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరో వైపు నూతన సీఎస్‌గా నియమితులైన నీరభ్ కుమార్ ప్రసాద్ సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో బాధ్యతలు చేపట్టారు.

# రేపు ప్రధానిగా... మోడీ ప్రమాణ స్వీకారం



(మొదటిపేజీ తరువాయి)

మోదీ అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందించామని, ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 9న ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాష్ట్రపతికి తెలియజేశామని వెల్లడించారు.ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్డీయే కూటమి నేతలు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్,ఏక్‌నాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఎన్డీయే పక్షనేతగా మోదీని ప్రతిపాదించగా ఎంపీలంతా ఆమోదించారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి ప్రధానిగా ఈ నెల 9న కర్తవ్యపథ్‌లో ప్రమాణం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు మోదీ బాధ్యతలు చేపట్టేలా ముహూర్తం ఖరారు చేశారు. ఆ రోజు ప్రధానితో పాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అందజేశామని ప్రధాని మోదీ తెలిపారు. ఆజాదీ కా అమృత్ ఉత్సవాల తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తాం. ప్రజల ఆకాంక్షల మేరకు మరింత ఉత్సాహంగా పని చేస్తాం. ఇవాళ ఉదయమే ఎన్డీయే నేతలంతా కలిసి చర్చించాం. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కోరాం. ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తామని రాష్ట్రపతికి తెలియజేశాం అని మోదీ తెలిపారు. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని పలువురు దక్షిణాసియా నేతలకు ఆహ్వానాలు అందాయి. మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముయిజ్జును కూడా పిలిచారు. మయిజ్జు మోదీకి అభినందనలు తెలిపారు. ఆయన ఆ ఆహ్వానాన్ని స్వీకరించారు.

గతకొంత కాలంగా మయిజ్జు చైనా దేశానికి అనుకూలంగా పని చేస్తూ భారత్ కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కూడా దూరమవుతున్నట్లు కనిపిస్తుంది.

శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాల నేతలకు ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వానాలు అందాయి. ప్రమాణ స్వీకారోత్సవానికి మోదీ ఆయనను ఆహ్వానించినట్లు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే కార్యాలయ వీరిడియా విభాగం తెలిపింది. విక్రమసింఘే ఆహ్వానాన్ని అంగీకరించారని, ఎన్నికల విజయంపై మోదీకి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, నేపాల్ నేత పుష్ప కమల్ దహల్ ప్రచండ కూడా వేడుకకు హాజరు కావాల్సిందిగా కోరారు.

# భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి

(మొదటిపేజీ తరువాయి)

తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేక పోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటా పంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ చురకలంటించారు.

# ఇక ఎల్ఆర్ఎస్ క్లియర్

**హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్)**



ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే దరఖాస్తులు పూర్తి చేయక పోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ఈ పక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగు పరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పనికి నిర్దిష్ట సమయం

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగు తుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్ల స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం విలేకరులతో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోయినప్పటికి నిర్లక్ష్యం వహిస్తూ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని, దేశంలోనే పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అత్యున్నత సంస్థ అయిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీలకు బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు.

## బాబు ప్రమాణానికి మోడీ రాక

**అమరావతి జూన్ 7(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొలువుదీరనుంది. ఇందుకోసం మంగళగిరిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. వర్షం పడే ఛాన్స్ ఉండడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆ రోజే కొందరు మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది. అయితే ఎవరెవరు మంత్రులన్నది బాబు ఢిల్లీ నుంచి వచ్చిన తరవాత నిర్ణయించనున్నారు. ఇందులో ప్రధానంగా లోకేశ్, యనమల రామకృష్ణుడు, అచ్చన్నాయుడు, నారాయణ, తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి, జనసేనల నుంచి ఎవరన్నది కూటమి నేతల చర్చల్లో తేలనుంది. ఇదిలావుంటే స్పీకర్ పదవి కూడా కీలకమే కావడంతో పలువురు దీనికోసం పట్టుబట్టే అవకాశం ఉంది. స్పీకర్ పదవిపై మాత్రం సస్పెన్స్ వీడటం లేదు. స్పీకర్ పోస్ట్ కోసం ముగ్గురు, నలుగురు పోటీ పడుతున్నారు. జనసేన కోరుకుంటే నాదెళ్లకు ఆ పదవి దక్కవచ్చు. ఇకపోతే శాసనసభ వ్యవహారాలపై పట్టున్న నేతనే ఎన్నుకునే అవకాశం ఉంది. అయితే స్పీకర్ పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు రఘురామ కృష్ణరాజు ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు.

## ఓడిన నేతలకు రక్షణ లేకుండా పోయింది

(మొదటిపేజీ తరువాయి)

అయిపోయిందని ఆరోపించిన ఆయన వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తల పైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారని అన్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణ లేకుండా పోయిందని అంటూ వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ ఇళ్లపై టీడీపీ కార్యకర్తల దాడిని పరోక్షముగా ప్రస్తావించారు. ఉన్నత చదవులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అంటూ ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి విరీద పలువురు నిరసనకు దిగిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. గడచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతు లన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడు రోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి, పౌర స్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోందని, గవర్నర్ జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచెలెమ్మలకు వైసీపీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## పరువు నష్టం కేసులో... రాహుల్‌కు ఊరట

**బెయిల్ మంజూరు చేసిన కర్నాటక కోర్టు**

**బెంగళూరు జూన్ 7(నిఘా న్యూస్):** 'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019 2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటనను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందు పరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ, నమ్మ బెంగళూరుకు వీరికు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై వీరు ఉపయోగించిన, ఇప్పటి వరకు వీరు రుజువు చేయలేక పోయినా తప్పుదారి పట్టించే, పరువునష్టం పూర్వక ప్రకటనలకు సంబంధించి భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు వీరికు స్వాగతం పలుకుతున్నాం అని పేర్కొన్నారు.

## మోడీని ఆశీర్వదించిన అద్వానీ

**న్యూఢిల్లీ జూన్ 7(నిఘా న్యూస్):** ఎన్డీయే లోక్‌సభాపక్ష నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ భాజపా కురువృద్ధుడు ఎల్.కె.అద్వాణీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన తర్వాత నేరుగా ఆయన ఇంటికివెళ్లిన మోదీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న విషయాన్ని ఆయనకు స్వయంగా చెప్పారు. ఇద్దరు నేతలూ వివిధ అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అక్కడి నుంచి పార్టీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఇంటికి వెళ్లిన మోదీ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. తమ వద్ద ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యా బలం ఉందని చెబుతూ అవకాశం ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేయనున్నారు. శుక్రవారం దిల్లీలో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోదీని లోక్‌సభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో విజయం సాధించింది. అయితే మిత్రపక్షాలతో కలిసి 293 స్థానాలను సొంతం చేసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది.

## మోడీ పవర్ ఫుల్ నేత : బాబు

**దేశానికి సరైన సమయంలో సరైన నేత దొరికారు**

**న్యూఢిల్లీ జూన్ 7(నిఘా న్యూస్):** ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాథ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఏ నేతలు బలపరిచారు. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ ప్రతిపాదనకు నూతన ఎంపీలు అందరూ ఆమోదం తెలిపారు. దీంతో మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగుమమైంది. ఈ ప్రతిపాదనను ఎన్‌డిఎ నేతలు రాష్ట్రపతి ముర్మకు అందచేస్తారు. ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మోడీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ అంతర్జాతీయంగా దేశానికి ప్రతిష్ట తీసుకొచ్చారని అన్నారు చంద్రబాబు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోడీ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. మోడీ నేతృత్వంలో భారత్ అగ్రదేశంగా ఎదుగుతుందని అన్నారు. ఏం సాధించాలన్న విజన్ కావాలని, మోడీ విజన్ ఉన్న నాయకుడని అన్నారు. భారత్ అగ్రదేశంగా ఎదగటానికి ఇది గొప్ప అవకాశం ఉందని అన్నారు. మొదటి నుండి ఎన్డీయేతో టీడీపీకి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. తనకు ఏ ఇజాలు తెలియవని, మానవత్వమే తన ఇజం అని ఎన్టీఆర్ అన్నారని గుర్తు చేశారు. తన జీవితంలోనే ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. ఎన్నికల సమయంలో కీలక ప్రచార సభల కోసం మోడీ వచ్చారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన నరేంద్ర మోదీ అని చంద్రబాబు పొగిడారు. నరేంద్ర మోదీకి విజన్, ఉత్సాహం ఉన్నాయని, పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు. తన విధానాలన్నింటినీ నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భారత్‌కు చాలా మంచి అవకాశమని, ఇప్పుడు మిస్ అయితే ఎప్పటికీ నష్టపోతామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



కారేపల్లిలో గల సాయిబాబా ఆలయానికి స్థానిక వ్యాపారి ఓరుగంటి రంగనాథ్ ఫ్యాన్లను బహు కరించారు. భక్తుల సౌకర్యార్థం సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసేందుకు నాలుగు ఫ్యాన్లను శుక్రవారం ఆలయ అర్చకులు నాగసాయి శర్మకు ఓరుగంటి రంగనాథ్ అందించారు. ఈ సందర్భంగా రంగనాథ్ ను ఆలయ కమిటీ, భక్త మండలి అభినందించింది. అలాగే ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని సాయిబాబా భక్తమండలి విజ్ఞప్తి చేసింది.
-కారేపల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి

### నాచారం కార్పొరేటర్ శాంతి విజ్ఞప్తి




**నాచారం, జూన్ 7 (నిఘా న్యూస్):** ఎన్నికల కోడ్ ఉండడంవల్ల చాలా రోజుల నుండి అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని వాటిని వెంటనే ప్రారంభించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి అలాగే వర్షాకాలం వచ్చేస్తున్నా, నాచారం పెద్ద నాల డీసిల్టింగ్ పనులు చేయలేదని ఫిర్యాదు చేశారు. బాబా నగర్ ఎస్టిపి నుండి నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్ పై చాలా కాలనీల వర్షపు నీటి లైన్ లు కలపబడ్డాయి. కానీ ఈ ట్రంక్ లైన్ కుఎలాంటి మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల వర్షాకాలంలో ఎక్కడైనా పైప్ లైన్ మధ్యలో జామ్ అయితే చాలా కాలనీలు ముంపుకు గురైవుతాయని తెలిపారు. ఇందిరానగర్ లో ఉన్న ట్రంక్ లైన్ లోని సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిల్లలో ఫ్రైడే డ్రై డే ప్రోగ్రామ్

### టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్




**గద్వాల, జూన్ 7 (నిఘా న్యూస్):** రాజోలి మండలం లోని తుమ్మిల్ల గ్రామంలో శుక్రవారం రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఫ్రై డే డ్రై డే ప్రోగ్రామ్ ను చేపట్టారు. ఇంటింటికి తిరిగి డ్రమ్ములను, గచ్చులను, బిందెలు, బాకెట్ లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ లార్వా ఉండకుండా చూసుకోవాలి, దోమలు పుట్టకుండా, కుట్ట కుండా, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ లేకుండా ఉండాలని, మురికి కాల్వలో చెత్త చెదారంను ఎప్పటి కప్పుడు తొలగించాలని ఆయన అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి తలుపులకు, కిటికీలకు కర్టెన్స్ పెట్టుకోవాలని, రాత్రి పూట నిద్ర పోయేటప్పుడు దోమ తెరలు వాడాలని ఆయన చేప్పారు. అలాగే గుడ్ నైట్ గానీ, ఆల్ అవుట్ గానీ వాడాలని అన్నారు.పబ్లిక్ కుళాయి దగ్గర నీరు నిల్వలేకుండా ఉండాలని, గుంతలను మట్టితో పూడ్చి వేయాలని ఆయన అన్నారు. వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లెప్రసి నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, అశా కార్యకర్తలు రాజేశ్వరి, రామ లక్ష్మీ, జగన్ మాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రణతి సిందేకు ఘనంగా సత్కారం



**వనపర్తి, జూన్ 7 (నిఘా న్యూస్):** మంచి మార్కులు, సీట్లు సాధించిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఐక్యవేదిక కోరుకుంటుందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. వనపర్తి మండలం ఆప్పాయిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది మాధవరావు కుమార్తె ప్రణతి సిందేకు ఎంబిబిఎస్‌లో సీటు రావడంతో శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వారి స్వగృహంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ విద్యాపర్తి అయిన వనపర్తిలో విద్యార్థులు మంచి మార్కులతో వనపర్తి పట్టణానికి, జిల్లాకు పేరు తెస్తున్నారని వారిని ప్రోత్సహిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఇక ముందు కూడా సన్మానాలు చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడంలో ఐక్యవేదిక ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జే.రమేష్, గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, ఆనంద్, బొడ్డుపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు పోలీసుల కౌన్సిలింగ్



**మేడ్చల్, జూన్ 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులకు మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ ఏసీపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైనా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే జరిమానాతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

### ధ్వజారోహణంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, జూన్ 7 (నిఘా న్యూస్):** హెచ్ బి కాలనీ కృష్ణానగర్ కాలనీ శ్రీ గోదా తాయారు రంగనాథ స్వామి దేవస్థానంలో రంగనాథ స్వామి నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు శుక్రవారం సుప్రభాత సేవతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు జరిగాయి. ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు జె.ప్రభుదాస్ పి.దేవేందర్ రెడ్డి స్థానిక నాయకులు స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొన్నారు. ప్రాబోదకి అనంతరం ద్వార తోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన అనంతరం అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహవనం జరిగాయి. వైనతేయ ప్రతిష్ఠ, ధ్వజపట ఆరాధన, ధ్వజారోహణం, గరుడబలి, ప్రసాద నివేదన అనంతరం ఆ ప్రసాదాన్ని సంతానార్థులైన జంటలకు వితరణ చేయడం జరిగింది. కన్నుల పండువగా జరిగిన ధ్వజారోహణం అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ జరిగాయి.శ్రీరంగగిరి వైభవం భాగ్యనగరమంతా వ్యాపించి, నగరానికే ఈ కొండ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా కొనసాగుతున్న బడిబాట

- ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయండి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**వరంగల్, జూన్ 7 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్య శాఖ నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంను మొక్కుబడిగా కాకుండా పకడ్బందిగా నిర్వహించాలని బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు విద్యాశాఖ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారులను డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండలో డిబిఎఫ్ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. దళితులకు పేదలకు నాణ్యమైన ఉన్నత విద్యావకాశాలను పెంపొందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నర్సరీని ప్రారంభించాలని ఉపాధ్యాయ ఖాళీలలను భర్తి చేయాలన్నారు. విద్యకు రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులను కేటాయించి తెలంగాణ సమాజాన్ని విద్య, వైజ్ఞానిక రంగాల్లో అగ్రగామిగా నిలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని విద్యాలయాలలో మౌళిక వసతులను కల్పించాలి. విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించే శాస్త్రీయ దృక్పథం కలిగిన విద్యా విధానాలను అమలు చేయాలన్నారు. గురుకులాలు,సంక్షేమ హస్టళ్ళలో కనీస వసతులను పెంపొందించాలని. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మొటిక్,మెస్ చార్జీలను పెంచాలన్నారు. ప్రతి మండలం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాలయాలను ప్రవేశపెట్టాలని అంబేద్కర్ విద్యానిధి,బెస్ట్ అవలెబుల్ పథకాలకు నిధులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీలో మరుగుదొడ్డి సమస్య



### డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ కు విజ్ఞప్తి

**వనపర్తి, జూన్ 7 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీ వాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళు _న్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జెడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు సాయిలీల, మునీరుద్దీన్ శ్రీనివాసులు వినోద్, గౌడ్ రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సమస్యలు తలెత్తకుండా చూడండి

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన




**హబ్సిగూడ, జూన్ 7 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన అధికారులకు సూచించారు. హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన రామ్ రెడ్డి నగర్‌లో స్థానిక సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులతో సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలం లో డ్రైనేజ్ సమస్య మంచినీళ్లలో డ్రైనేజీ నీళ్లు కలవడం జరుగుతుంది. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించడం జరిగింది. జిహెచ్ఎంసి అధికారులు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ.సాయికిరణ్, శానిటేషన్ విభాగం డి.ఈ.ఈ. చందన, జలమండలి ఏఈ రవీందర్, రామ్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బత్తుల నాగరాజు యాదవ్ పెంటవెల్లి వెంకన్న, ఇరుపాటి లక్ష్మణ్, అనేం అశోక్ కుమార్, పుట్ట కృష్ణ, సింగ జోగి మల్లేష్ స్థానికులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు తుంగతుర్తి అభినందనలు



**మేడిపల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు క్షణక్షణం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి నుండి తన ఆదిపత్యాన్ని ప్రదర్శిస్తూ భారీ మెజార్టీతో విజయ కేతనాన్ని ఎగుర వేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ప్రచార బాధ్యతలు చేపట్టిన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన నేపథ్యంలో తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు యువకులకు తీన్మార్ మల్లన్న ఎల్లప్పుడూ అండగా ఉంటాడని, గత నెల రోజులుగా తీన్మార్ మల్లన్న విజయం కోసం నిరంతరం కృషి చేసిన తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలకు, భారీ మెజార్టీతో గెలిపించిన పట్టభద్రులకు, తనతో పాటు తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులకు, మల్లన్న విజయంలో తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

## గ్రూప్1 పరీక్షల్లో.. పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





**వనపర్తి, జూన్ 7 (నిఘా న్యూస్):** జూన్ 9న ఆదివారం జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల లోపు పరీక్షా కేంద్రంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు.గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా బాధ్యతలు, నియమ నిబంధనలను వివరించారు.

## కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్



**వనపర్తి, జూన్ 7 (నిఘా న్యూస్):** నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గోపాల్ పేట మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం గోపాల్ పేట మండలంలోని బుద్ధారం, పొల్కేపాడు, చాకల్ పల్లి, ఏదుట్ల గ్రామాల్లో విత్తన దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన డీలర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, కల్తీ,నకిలీ విత్తనాలు విక్రయించరాదని, విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలని చెప్పారు.విత్తనాలు ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని, కృత్రిమ విత్తనాల కొరత రైతులకు సృష్టించరాదని, లేబుల్, ప్యాకింగ్ లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని, బీటి-3 పత్తి విత్తనాలు విక్రయించ రాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, ఆర్ఐ యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



**కథలాపూర్, జూన్ 7 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో జడ్పిటిసి నాగం భూమయ్య జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. మండల, గ్రామ, జిల్లాలోని నాయకులు, అభిమానులు అక్కడికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్ రావు,ఏఎంసి మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాంపల్లి లింబాద్రి,కో ఆప్షన్ సభ్యులు రఫీ,మాజీ చైర్మన్ గంగాధర్,సర్పంచులు,ఎంపిటిసిలు,సింగిల్ విండో చైర్మన్లు,మాజీ చైర్మన్లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి పెళ్లిరోజు వేడుకలు



**కోరుట్ల, జూన్ 7 (నిఘా న్యూస్):** కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు రజని దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా జువ్వాడి భవన్‌లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్‌పార్టీఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువాడి కృష్ణారావు ఈ సందర్భంగా కేక్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని నిరాశ్రయులకు కాంగ్రెస్ నాయకులు చిట్మెల్లి రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య,ఎంబేరి సత్యనారాయణ, రిజ్వాన్, ముల్క ప్రసాద్, గుంటుక రాజు,తెడ్డు విజయ్,ఏఆర్అక్బర్, తుపాకుల బాజన్న, గంగధారి రమేష్,గంగధారి చంద్రశేఖర్,చిట్యాల సందీప్, ఎండి సబీల్, పిన్నంశెట్టి మధుసూదన్,మాజీ సర్పంచ్ పూదరి నరసయ్య, ప్రసాద్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు మూగ జీవాలు బలి



**షాద్ నగర్, జూన్ 7 (నిఘా న్యూస్):** నియోజక వర్గంలోనీ దేవుని మామిడిపల్లి గ్రామంలో బోద్ధ శంకరయ్య యాదవ్ కు చెందిన మూగజీవులు శుక్రవారం కురిసిన వర్షానికి పిడుగు పడి నాలుగు గొర్రెలు, నాలుగు మేకలు మృతి చెందాయి. రాధిక పరిస్థితి బాగోలేని శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూన్ 7 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని ఉప్పల్ కాంగ్రెస్ ఇన్ చార్జి పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ, నాచారం, రామంతపూర్ మల్లాపూర్ కుషాయిగూడ చిలుకా నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉన్నా లేక పోయినా రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు.

## జ్యోతుల నెహ్రూకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### కాకినాడ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి ధారా యేసురత్నం



**కాకినాడ, జూన్ 7 (నిఘా న్యూస్):** జగంపేట శాసన సభ్యులుగా రికార్డు మెజార్టీతో చరిత్ర సృష్టించిన జ్యోతుల నెహ్రూను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి దారా యేసురత్నం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతులనెహ్రూలాంటి ప్రజానాయకుడు నాలుగుసార్లు జగ్గంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మెట్ట ప్రాంత అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూను ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వంలో మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన మంత్రిగా అవకాశం ఇస్తే మెట్ట ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఇక్కడ యువతకు ప్రజలకు అన్ని కులాలకు అన్ని మతాలకు మంచి జరుగుతుందని కాబట్టి వారికి అవకాశం కల్పించాలనిచంద్రబాబు,పవన్‌కళ్యాణ్ ను కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత గళం టీం సభ్యులు పాల్గొన్నారు.



**మల్కాజీగిరి ఎంపీగా ఎన్నికైన ఈటల రాజేందర్ ను కలిసి సన్మానించిన మలక్ పేట్ గో రక్షక్ దళ్ నాయకులు సంతోష్ ముదిరాజ్, ఇస్లావత్ వెంకటేష్, కరణం ప్రశాంత్, వంశీ, మహేష్, గణేష్ తదితరులు.**

*–అంబర్ పేట్, జూన్ 7 (నిఘా న్యూస్):*

## భద్రకాళి ఆలయంలో మంత్రి సురేఖ పూజలు



**వరంగల్, జూన్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ కె శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి మంత్రి సురేఖ అమ్మవారికి గజమాలలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారికి ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో మంత్రికి ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈఓ కె శేషుభారతి అమ్మవారి చిత్రపటాన్ని బహూకంరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ జిల్లా సహాయ కమీషనర్ రామల సునీత, పర్యవేక్షకులు వీరస్వామిలు, దేవాలయ సిబ్బంది, మాజీ ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులున్నారు.

# డీఆర్పీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




### అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి

**రాయచోటి, జూన్ 7 (నిఘా న్యూస్):** ప్రాథమిక విద్యలో పునాది అభ్యసనానికి ఎంతో ప్రాధాన్యం ఉందని, తెలుగు, గణితంలో పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటి డైట్ కళాశాలలో గురువారం, శుక్రవారం జరిగిన రెండు రోజులు డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ (డి.ఆర్.పి) లకు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా గతేడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి 60 రోజుల సర్టిఫికేట్ కోర్సులో భాగంగా డీఆర్పీలకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. తిరిగి జిల్లాలోఎంపిక కాబడిన 90 మంది డీఆర్పీలకు రెండు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన శిక్షణ పొందిన డీఆర్పీలు తిరిగి మండల స్థాయిలో రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించిన తేదీల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి రోజు స్టేట్ అబ్జర్వర్ గా గిరిబాబు యాదవ్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు.కీ రిసోర్స్ పర్సన్స్ (కే.ఆర్.పి)లుగా ఉపేంద్ర కుమార్, శ్యామల దేవి, డైట్ లెక్చరర్ రెడ్డయ్య వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు ఆంజనేయులు కోర్స్ ఇన్చార్జిగా వ్యవహరించారు. డైట్ లెక్చర్లు శివ భాస్కర్, పిఎస్ఎండి అసదుల్లా, నాగరాజు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి.సమీవుల్లా ఖాన్ పాల్గొన్నారు. ఇది 60 రోజుల జ్ఞాన ప్రకాష్ సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించింది 90 మంది డి.ఆర్.పి లకు గాను 82 మంది మాత్రమే హాజరయ్యారు.

# వ్యవసాయ పనులకు మార్గదర్శి మృగశిర

### మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 7 (నిఘా న్యూస్):** రుతు సంబంధ మైన మృగశిర కార్తె పండుగను పురస్కరించుకుని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఉభయ ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి ఈ మృగశిర కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో రైతులు ఘనంగా ఏరువాకను ప్రారంభించి,సమృద్ధిగా పంటలు పండించాలని నామ ఆకాంక్షించారు. తొలకరి జల్లులు పులకరింతతో పుడమి పులకించి, పాడి పంటలు వృద్ధి చెందాలని, ఈ ఖరీఫ్ లో రైతులకు రుతు పవనాలు బాసటగా నిలిచి, సిరుల పంట రాసులతో అంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన లక్ష్యాలు సిద్ధించాలన్నారు. మృగశిర కార్తె వచ్చిందంటే రైతులకు, సమస్త ప్రాణ కోటికి సకల జనులకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారని, ఈ కాలంలో రుతుపవనాలు వేగంగా విస్తరించి, పొలాలు దుక్కి దున్ని పంటలు వేస్తారని పేర్కొన్నారు. తొలకరి వర్షాలకు పుడమి పలకరించి, పంటలు సమృద్ధిగా పండుతాయని ఆకాంక్షించారు.వ్యవసాయ పనులు ప్రారంభానికి సూచనగా జరుపుకునే పండుగ కావడం వల్ల రైతులు భక్తి శ్రద్ధలతో ప్రకృతిని ఆరాదిస్తారని చెప్పారు. అన్నదాతలకు, గ్రామీణ ప్రజానీకానికి నిత్య జీవనోపయోగిగా, వ్యవసాయ పనులకు మార్గదర్శిగా ఈ కార్తె ఉపయోగ పడుతుందని అన్నారు. భూమంతా చల్లబడు తుందన్నారు. వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నామ పేర్కొన్నారు.

# రేషన్ డీలర్ భర్త అరాచకం

### మడిగే ఖాళీ చేయనని మొండికేస్తున్న వైనం



**అంబర్ పేట్, జూన్ 7 (నిఘా న్యూస్):** అంబర్ పేట సర్కిల్ పరిధిలోని ఓ రేషన్ డీలర్ భర్త మడిగెను అద్దెకి తీసుకుని షాపును ఖాళీ చేయకుండా ఇంటి యజమానిని వేధించడంతో ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి విచారణకు ఆదేశించడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు సదరు డీలర్ భర్తతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే మూడు నెలల క్రితం డాక్టర్ శేఖర్ రెడ్డి తులసీ నగర్ కాలనీలోని ఇంటిని, డీలర్ అద్దెకుంటున్న మడిగే ను మరో వ్యక్తికి విక్రయించారు. తన ఇంటిని మరో వ్యక్తికి అమ్మి వేశానని, రేషన్ షాప్ నడుపుతున్న మడిగేను ఖాళీ చేయాలని డాక్టర్ డీలర్ భర్త రవికి చెప్పాడు. దీంతో చేసేదిలేక ఇంటి యజమాని డాక్టర్ శేఖర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి డీలర్ భర్త పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన మంత్రి పౌరసరఫరాల కమిషనర్, హైదరాబాద్ జిల్లా సిఆర్ఓను విచారణకు ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల సూచన మేరకు అంబర్ పేట సర్కిల్ ఏఎస్ఓ దీప్తి,అధికారులు ఇటీవల 674 రేషన్ షాప్ కు వచ్చి డీలర్ భర్త రవితో చర్చలు జరిపారు. తనకు మడిగేలు దొరకడం లేదని, తనకు మడిగే దొరికితేనే ఖాళీ చేస్తానంటూ డీలర్ భర్త చెబుతున్నాడు. అలాగే కొంతమంది బిఆర్ఎస్ నేతలతో డీలర్ భర్త రవి అధికారులపై ఒత్తిడి తేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గతంలో 674 షాపుపై వినియోగదారుల నుండి ఫిర్యాదులు రావడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు గతంలో షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అక్రమాలు బయటపడడంతో షాపును పలుమార్లు అధికారులు సీజ్ చేశారు. అయినప్పటికీ డీలర్ భర్త పై స్థాయిలో పైరవీలు చేసుకుని షాపును తిరిగి తెచ్చుకున్న పౌర సరఫరా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

### రంగాపురంలో బడిబాట ర్యాలీ

**పెబ్బేరు, జూన్ 7 (నిఘా న్యూస్):** బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు.శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా పాఠశాలల్లో అన్ని విధాలా సౌకర్యాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఉచితంగా ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం వంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.



కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణాచారి,గోవర్ధన్ రెడ్డి,ఎం.ఎన్ విజయ్ కుమార్,రాజశేఖర్ గౌడ్,పి.భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టులో బడిబాట ర్యాలీ



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 7 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని అబ్దుల్లాపూర్ మెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని పాఠశాలలో చేర్పించడానికి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధుల చేత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి , ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, మండల కో-ఆప్‌గౌస్‌పాషా,మేడిపల్లివెంకటేష్,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, గ్రామ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని హనుమంతుడు పేట రోడ్డు మార్గంలో, చందపల్లి ప్రాంతాల్లో నిర్మించి ఉన్న పలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో త్రాగునీరు, కరెంటు, డ్రైనేజీ, రోడ్డు లాంటి ప్రధాన సమస్యలు ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే త్రాగునీటి, డ్రైనేజి,కరెంటు, రోడ్డు ఇతర సమస్యలు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. అతి తొందరలోనే పూర్తి స్థాయిలో పనులు అన్నీ పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, విద్యుత్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డబుల్ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో పిల్లలను చేర్చకండి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు



**భువనగిరి, జూన్ 7 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్లు లేకుండా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల అనే పేరుతో పిల్లలను చేర్పించిందని ఇంటింటికి తిరుగుతున్నారు. ఈ చైతన్య పాఠశాలకు ఎలాంటి అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దని కోరారు. 20 రోజుల క్రితం వలిగొండ మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల అనే బోర్డు పెట్టి అడ్మిషన్లు తీసుకున్న పరిస్థితి. దీన్ని వెంటనే జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి ఈ పాఠశాలకు ఇలాంటి గుర్తింపు పర్మిషన్లు లేవు అడ్మిషన్లు వేసి తల్లిదండ్రులు మోసపోవద్దని చెప్పి జిల్లా విద్యాధికారి సూచించారు. మండల విద్యాధికారి శ్రీ చైతన్య పాఠశాలపై కేసు నమోదు చేశారు. ఇలాంటి పాఠశాలల్లో పిల్లలను చేర్చి ఫీజులు కట్టి మోసపోవద్దని ఇలాంటి స్కూల్లో పూర్తిగా నడుస్తాయో మధ్యలో ఆగిపోతే తెలియని పరిస్థితి ఇలాంటి పాఠశాలలో పిల్లలను చేర్పించి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్ వద్దని ఎస్ఎఫ్ఐ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాసు మండల అధ్యక్షులు ఎస్.కె ఫర్దిన్, మైసోల్ల నరేందర్, వేములకొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య



**పెబ్బేరు, జూన్ 7 (నిఘా న్యూస్):** వనపర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ అని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదే స్ఫూర్తితో రాబోయే స్తానిక ఎన్నికలో పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య శుక్రవారం పిలుపునిచ్చారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి అండదండలతో ప్రజలకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డిపై విశ్వాసం ఉంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నట్లు తెలిపారు. మల్లు రవి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే పార్టీకి శ్రీ రామ రక్ష అని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు,అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కంటికి రెప్పలా చూసుకుంటారని,ప్రతి ఒక్కరం కష్టపడి రాబోయే స్తానిక ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్ తో భవన నిర్మాణ కార్మికుడి మృతి



**రాజేంద్రనగర్, జూన్ 7 (నిఘా న్యూస్):** కూలి పనులకు వచ్చి ఓ వ్యక్తి తిరిగి రాని లోకాలకు వెళ్లిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ హిమగిరి నగర్ లో ఓ ఇంటి వద్ద తిమ్మారెడ్డి అనే వ్యక్తి కూలి పనులకు వచ్చి గుణపంతో పనిచేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంచిరేవులలో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

### నార్సింగి మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ

**గండిపేట, జూన్ 7 (నిఘా న్యూస్):** గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ మంచిరేవులలో జరుగుతున్న వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తారని కావున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు ఎదురవకుండా అన్ని చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను సూచించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ విభాగం సిబ్బంది పారిశుధ్య పనులను చేపట్టారు.



మేడ్చల్ పట్టణంలో రాజేష్ పటేల్ ఆధ్వర్యములో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలవడానికి ప్రతి క్షణం కృషి చేసిన బీజేపీ నాయకులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ పటేల్ బాల్ రెడ్డి, తిరుమలేష్, బీజేపీ మండల కార్యదర్శి మహేష్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

-మేడ్చల్, జూన్ 7 (నిఘా న్యూస్):

## నేడు బుద్ధవనంను సందర్శించనున్న జూపల్లి

### బుద్ధ వనంను పరిశీలించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



**నాగార్జున సాగర్, జూన్ 7 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో బుద్దవనంను సందర్శించిన నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న కుందూరు రఘువీర్ రెడ్డిని ఐదు లక్షల 50 వేల మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన జాయవీర్ రెడ్డి ఎన్నికల తరువాత నియోజవర్గంలో అన్ని మండలాలలో పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రపంచ పర్యాటక కేంద్రం, నాగార్జున సాగర్ బుద్దవనంను శనివారం సందర్శించ నున్నారు. ఈ సంధర్భంగా బుద్ధ వనంలో జాతక చక్రం బుద్దుని స్థూపం బుద్ధ వనంలో వ్యూపాయింట్‌ను, సందర్శకులకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ ఉంగరాల శ్రీను, హాలియా మున్సిపల్ చైర్మన్ నరేందర్ రెడ్డి, రమేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు కాసిం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విరుపాక్షమ్మకు మొక్కులు తీర్చుకున్న టిడిపి



**చంద్రగిరి, జూన్ 7 (నిఘా న్యూస్):** పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీలో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా పులివర్తి నాని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజార్టీతో గెలుపొందడంతో అగ్రహారం శ్రీవిరుపాక్షమ్మకు టిడిపి నాయకుల మొక్కులు శుక్రవారం తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ నాయుడు, చిత్తూరు జిల్లా టిడిపి మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొంగర బాలాజీ బెంగళూరు హొస్కోట కార్పొరేటర్ నితిన్, రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, డి. దామోదర్ నాయుడు, బి. మదన్ మోహన్ చౌదరి, హేమాద్రి, రవి, కేశవులు, రాజశేఖర్, అరుణ్, కె. హేమ సుందర, ప్రవీన్, భరత్, పి. కిరణ్ హరి పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు ప్రత్యేక బస్సులు



**ఘట్ కేసర్, జూన్ 7 (నిఘా న్యూస్):** ఈనెల 9న జరగనున్న గ్రూప్-1 పరీక్షల నిమిత్తం హాజరయ్య అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆదివారం జరగనున్న గ్రూప్-1 పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థుల కోసం సంస్థ ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. ఘట్ కేసర్ తో పాటు ఇతర ప్రాంతాలకు చెంగిచెర్ల డిపో పరిధిలోని అన్ని ప్రాంతాల నుండి నగరానికి ప్రత్యేక బస్సులు నడుస్తాయని చెప్పారు. ఒకే చోట నుండి 40 మందికి పైగా పరీక్షలు రాసే అభ్యర్థులు ఉన్నచో వారు ఉన్న చోటు నుండి ఎగ్జామ్ సెంటర్ వరకు స్పెషల్ ఆపరేషన్ బస్సులను నడపనున్నట్లు, గ్రూప్-1 ఎగ్జామ్స్ రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## కారేపల్లిలో మద్యం సిండికేట్

### ఎక్సైజ్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల నిరసన



**కారేపల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** మండలంలో మద్యం సిండికేట్ వ్యాపారం ఇష్ట రాజ్యంగా కొనసాగుతుందని, దీనిని ఖండిస్తూ నేరుగా కాంగ్రెస్ నేత ఎక్సైజ్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులు చూస్తూ చూడనట్లు ఉండడంతో మాదారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత వినోద్ ఎక్సైజ్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వాన్ని బదనాం చేయవద్దని మద్యం ఎమ్మార్పీ ధరలకు అమ్మకాలు జరపాలని. మద్యం షాపులో ఒక బీరుపై 15 రూపాయలు అదనపుగా వసూలు చేస్తున్నారని. వీరి నిర్లక్ష్యం ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తుందని. కాంగ్రెస్ నేత వినోద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ ప్రతాప్, గుగులోత్ భీముడు నాయక్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను విద్యకు దూరం చేయొద్దు

### పెద్దపల్లి డీఈఓ డి.మాధవి



**పెద్దపల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పెద్దపల్లి డీఈఓ డి.మాధవి కోరారు. శుక్రవారం ఆమె కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంఎన్ఓలతో కలిసి కాలినడకన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఫ్లెక్సీలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ విద్యా సౌకర్యాలను వివరించారు. అనంతరం ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకుల చేత శాస్త్రీయ విద్యా విధానంలో బోధన చేయిస్తున్నామని, బడీడు కలిగిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డీఈఓ కోరారు. పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడాలని, ఫీజుల రూపంలో చెల్లించే డబ్బును పిల్లల పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, దానికి ఉదాహరణ తామేనన్నారు. అన్ని హంగులతో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి, ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను పొందాలని పిల్లల తల్లిదండ్రుల్ని డీఈఓ కోరారు. తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీలు నూనేటి సంపత్ యాదవ్ వంగల తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్ని అందంగా ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చదువులో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంఈఓ టి. సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయని, గ్రామంలోని బడీడు పిల్లలందరినీ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రుల్ని కోరారు. కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ స్పెషల్ ఆఫీసర్ గోవర్ధన్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు నరేడ్ల సునీత, ఈర్ల సమ్మయ్య, అల్లూరి రవీందర్, ఏపీఎం కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాలపై భారత్ ఆదివాసి పార్టీ హర్షం

- ఎస్టీ నియోజక వర్గాలలో నకిలీలను ఓడించిన ఓటర్లకు ధన్యవాదములు
- గెలిచిన ఆదివాసి ఎమ్మెల్యే లందరికి శుభాకాంక్షలు



**జీలుగుమిల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం మండల కేంద్రంలో భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోదెం ముక్కయ్య ఇంటివద్ద భారత్ ఆదివాసి పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆసమావేశంలో సాదారణ ఎన్నికల ఫలితాలపై భారత్ ఆదివాసి పార్టీ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఎస్టీ నియోజక వర్గాలలో నకిలీ ఎస్టీ లను ఓడించిన ఓటర్లకు ధన్యవాదములు, గెలిచిన ఆదివాసి ఎమ్మెల్యే లందరికి శుభాకాంక్షలు తెలుపుతూ తీర్మానం చేశారు. సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న భారత్ ఆదివాసీ పార్టీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారత్ ఆదివాసి పార్టి నుండి రాజస్థాన్ రాష్ట్రం బన్స్ వారా లోక్ సభ స్థానం నుండి రాజ్ కుమార్ రోత్ 2,47,054 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారని, అదే పార్లమెంట్ పరిధిలో బాగిదొర అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భారత్ ఆదివాసి పార్టీ అభ్యర్థి జే .కృష్ణ పటేల్ గెలుపొందారని తెలియజేసారు. దేశవ్యాప్తంగా ఆదివాసీల గొంతు పార్లమెంట్ లో వినిపించడానికి ఇప్పుడు ఆదివాసీలకు పెద్ద దిక్కు భారత్ ఆదివాసి పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టిగా రాష్ట్రంలో అధికార పార్టీకి, ప్రభుత్వానికి, నిర్మాణాత్మక సహకారం అందిస్తామని తెలియ జేశారు. ఆదివాసి ఎమ్మెల్యేలందరూ ఆదివాసీల చట్టాలను హక్కులను కాపాడటానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు తెల్లం లక్ష్మణరావు సరియం కన్నప రాజు తెల్లం రాజు సరియం ప్రభాకర్ తెల్లం దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన మోడీ ప్రభంజనం.. కేంద్రంలో కుల గణన చేపట్టాలి

### బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్



**చిగురుమామిడి, జూన్ 7 (నిఘా న్యూస్):** కేంద్రంలో కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ ఆధ్వర్యములో చిగురు మామిడిలో మండల కేంద్రములో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభంజనం తగ్గిందని, ఈ పరిణామం బీజేపీ పదేళ్ల పాలనకు తిరోగమనమని అన్నారు. గత రెండు ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ తగ్గి, విపక్షాల కూటమి అనూహ్య రీతిలో పుంజుకుంద న్నారు. అయోధ్య పేరుతో మత పరంగా ఓట్లు సంపాదిస్తామనే కపట ఆలోచన బెడిసి కొట్టిందన్నారు. ఉత్తరప్రదేశ్ లో ఆ పార్టీ మెజార్టీ తగ్గడం, అయోధ్య దేవాలయం ఉన్న ఫైజాబాద్ లో ఓడిపోవడం అందుకు నిదర్శన మన్నారు. దేశములో అత్యధికంగా ఉన్న ఓబీసీల మీద దళిత బహుజనుల సంక్షేమం మీద, వారి ప్రయోజనాల మీద దృష్టి పెట్టాలన్నారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం వెంటనే కేంద్రములో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అబ్ కా బార్ ఛార్ సౌ పార్ నినాదంతో 400 సీట్లు సంపాదించి, భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటనలు చేశారన్నారు. దేశములో ప్రజా స్వామ్య వాదులు, లౌకిక వాదులు, రాజ్యాంగ పరిరక్షక వాదుల వ్యతిరేకత వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న జనతా దళ్ నాయకులు కుల గణన చెప్పట్టాలనే ప్రతిపాదనను బీజేపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు రామోజు రాజకుమార్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి తిరుపతి, మండల యూత్ నాయకులు గట్టు ప్రశాంత్, పెసరి శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, గంగుల లింగం యాదవ్, పెసరి వెంకటయ్య, గండికోట రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## హెూమియో ఆసుపత్రి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయండి



- శిథిలావస్థకు చేరిన ఆసుపత్రులకు నూతన భవనాలు నిర్మించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**రామంతపూర్, జూన్ 7 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డ్ లో సీలింగ్ పెచ్చులు ఊడిన ఘటనలో గాయపడిన వైద్య విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని, రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవనాలు నిర్మించాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో జరిగిన ఘటన ప్రదేశాన్ని ఏఐవైఎఫ్ బృందం పరిశీలించడం జరిగింది. ఈ ఘటనలో మొదటి సంవత్సర వైద్య విద్యార్థిని స్నేహిత తలకు బలమైన గాయమై, తీవ్ర రక్తస్రావంతో 8 కుట్లు పడ్డాయని, హెడ్ నర్స్ సునీత కు స్వల్ప గాయాలయ్యాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాయపడిన వారిని ఆసుపత్రికి తెసుకెళ్లకుండా నిర్లక్ష్యం కనబర్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రస్తుతం మృత్యు కూపాలుగా మారాయని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ ఆసుపత్రులు శిథిలావస్థకు చేరాయని, మౌలిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధానంగా రామంతపూర్ లోని ఈ హెూమియోపతి ఆసుపత్రికి ఇటీవల 10 లక్షల గ్రాంట్ విడుదల అయిందని. మరమ్మతులు, ఇతర సదుపాయాల కోసం విడుదల చేశారని సూపరింటెండెంట్ లక్ష్మీ దేవి తమకు చెప్పారన్నారు. కానీ, ఆ నిధులను సక్రమంగా వాడనందునే ఈ ఘటన జరిగిందని వారు ఆరోపించారు. నాణ్యత పాటించకుండా తూతూ మంత్రంగా పనులు చేసి, కేవలం రంగులతో ఆసుపత్రి భవనాన్ని ముస్తాబు చేశారని ఎద్దేవా చేశారు. తక్షణమే ఈ వార్డులో ఉన్న పేషంట్‌లను ఇతర వార్డు లకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా హెూమియోపతి ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ ల మధ్య సమన్వయం కొరవడిందని, ఘటన జరిగినా ప్రిన్సిపాల్ అందుబాటులో లేరని, ఇటీవల జరిగిన సదరు ఆసుపత్రి మరమ్మతులు పనులన్నీ ప్రిన్సిపాల్ లింగ రాజు నేతృత్వంలో జరిగాయని, ఈ పనులలో అలసత్వం, నాణ్యత పాటించకుండా చేస్తున్న పనులను సూపరింటెండెంట్ హెచ్చరించినా నిర్లక్ష్యంగా ప్రిన్సిపాల్ వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వీరి నిర్లక్ష్యంతో ఇద్దరికి గాయాలయ్యాయని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, నిర్లక్ష్యం కనబర్చిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి నేతలు శేఖర్, మాజీద్, అనీల్ కుమార్, మహేష్, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీష్మితను సన్మానించిన శాంభవి



**వరంగల్, జూన్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయి పేటకు చెందిన దామర కొండ గ్రీష్మిత నీట్ లో ఇండియా 664/720 మార్కులు సాధించినందుకు రంగసాయిపేట శాంభవి మహిళ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గ్రీష్మితను శుక్రవారం రోజున శాలువాతో సత్కరించి బొకేలు అందించి సన్మానించారు. అనంతరం శాంభవి సభ్యులు మాట్లాడుతూ గ్రీష్మిత ముందు ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో శాంభవి మహిళ సంక్షేమ మండలి అధ్యక్షురాలు మాడిశెట్టి కవిత. ఉపాధ్యక్షురాలు బక్కి రమ ప్రధాన కార్యదర్శి శంకేశి రాధిక కోశాధికారి షేర్ల అమరావతి సహ కోశాధికారి ఆడప కవిత ముఖ్య సలహాదారులు కానుగంటి పద్మావతి తదితరులు సంక్షేమ మండలి సభ్యురాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గార్డెన్ వర్కర్ మృతి విచారకరం

### పోలీసుల విచారణకు సహకరిస్తాం

### వాక్సన్ పి అర్ వో శ్రీనివాస్





**సంగారెడ్డి, జూన్ 7 (నిఘా న్యూస్):** వాక్సన్ ఇంటర్నేషనల్ కాలేజీ గార్డెన్ వర్కర్ సంగమేశ్వర్ అదృశ్యమైన విషయం విధితమే. ఐనా అతను డ్యూటీ నుండి తిరిగి వెళ్లిన తరువాత మృతి చెందటం బాధకారమని పి అర్ వో శ్రీనివాస్ వద్దే పేర్కొన్నారు. సంగమేశ్వర్ మృతిపై పూర్తి విచారణకు యాజమాన్యం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. సంగమేశ్వర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొంటామని తెలిపారు. పోలీసుల దర్యాప్తుకు పూర్తిగా సహకారం అందించి దోషులకు శిక్షపడేల యాజమాన్యం తోడుగా నిలుస్తున్నారు. బాధితులకు అన్ని రకాల సహాయం చేయుటకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సూచనలు మేరకు తగిన చర్యలు చేపడుతామని అన్నారు.

## గుబ్బల మంగమ్మ తల్లికి ఎమ్మెల్యే మొక్కులు



**జీలుగుమిల్లి, జూన్ 7 (నిఘా న్యూస్):** టీడీపీ జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఠాపురం ఎమ్మెల్యేగా జనసేన పవన్ కళ్యాణ్ ,బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరుగులేని అఖండ విజయంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలవాలని, పోలవరం ఎమ్మెల్యేగా గెలుపొందాలని అమ్మవారిని కోరగా ఏజెన్సీ ఏరియాలో కొలువైన శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయం వద్ద శుక్రవారం ఉమ్మడి నాయకులతో అమ్మవారి వద్ద మొక్కలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవ్వరు ఊహించని రీతిలో కూటమి అనూహ్య విజయం సాధించడంతో చంద్రబాబు, పిఠాపురంలో జనసేన పవన్ కళ్యాణ్ పోలవరంలో నేను అధికారంలోకి రావడంతో పాటు పూర్వవైభవం తీసుకురావడం చాలా సంతోషంగా ఉన్నదని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం మంచి మంచి పనులు చేస్తూ ప్రజల మెప్పును పొందుతూ మళ్ళీ 2029 ఎన్నికలలో ఇదే మెజారిటీ తో గెలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుండి అన్ని మండలాల జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయనికి సహకరించాలి



**ధర్మపురి, జూన్ 7 (నిఘా న్యూస్):** నియోజకవర్గం లోని ధర్మారం మండల పరిధిలో ప్రతి నెల రెండవ శనివారం మరమ్మత్తు దృష్ట్యా శనివారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్మారం, మల్లాపూర్, కొత్తూరు సబ్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ధర్మారం విద్యుత్ ఏఈ ఎం.డి ఖాసిం ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## 12న సిఎంగా చంద్రబాబు ప్రమాణం

### ఏర్పాట్లను పరిశీలించిన అచ్చన్నాయుడు



**అమరావతి, జూన్7 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భారీ విజయంతో ఈనెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. మెదట జూన్ 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని వార్తలు వచ్చినప్పటికీ ఆరోజున మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనుండడంతో తేదీని మార్చాల్సి వచ్చింది. మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో సభ నిర్వహిస్తే అందరికీ అనువుగా ఉంటుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ముఖ్య నేతలతో కలిసి ఇవాళ స్థల పరిశీలన చేయనున్నారు. కార్యక్రమానికి మోడీ కూడా హాజరుకానున్న నేపథ్యంలో హైవే పక్కనే స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు టీడీపీ నేతలు చెప్తున్నారు. మరికాసేపట్లో టీడీపీ బృందంతో కలిసి ఆ ప్రాంతాన్ని అచ్చెన్నాయుడు పరిశీలించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ పెద్దఎత్తున అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లను చేయనున్నారు.

## ప్రజావాణి పునఃప్రారంభం

### ఆర్జీలు ఇచ్చిపందుకు వచ్చన జనం

**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం పునః ప్రారంభమైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ వల్ల తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే గురువారంతో ఎలక్షన్ కోడ్ ముగియడంతో నేటి నుంచి ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి తెలిపారు. గతంలో వలే మంగళ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రభుత్వ దృష్టి తీసుకురవాచ్చన్నారు. ప్రజావాణిలో వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారాలు చూపాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కాగా, ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ప్రతిరోజూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తాను కూడా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తానని తెలిపారు. అయితే మొదటి రోజు మినహా ఆయన ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం గమనార్హం. అదేవిధంగా రోజూ నిర్వహిస్తామన్న కార్యక్రమాన్ని వారంలో రెండు రోజులకు కుదించారు.

## కాంగ్రెస్ గూటికి చేరుకున్న విశాల్ పాటిల్

### వందకు చేరిన కాంగ్రెస్ సీట్ల సంఖ్య

### స్వాగతించిన మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్7(నిఘా న్యూస్):** భారత్‌లో రాజకీయ సమీకరణాలు రోజురోజుకి మారుతున్నాయి. తాజాగా మహారాష్ట్రలో రెబల్ ఎంపి విశాల్ పాటిల్ తిరిగి తన సొంత పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. విశాల్ పాటిల్ మద్దతుతో లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపిల సంఖ్య 100కి చేరింది. వికాస్ పాటిల్ మద్దతును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. విశాల్ పాటిల్, విశ్వజిత్ కదమ్‌లు గురువారం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిశారని, పార్టీకి తాను మద్దతు ప్రకటిస్తున్నట్లు విశాల్ పాటిల్ తెలిపారని ఖర్గే వెల్లడించారు. మహారాష్ట్ర వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమిలో సీట్ల ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని సాంగ్లీ నియోజకవర్గం శివసేన యుబిటికి కేటాయించారు. దీంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వసంత్‌దాదా మనవడైన విశాల్ పాటిల్ కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రకటించారు. సాంగ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్య అభ్యర్థిగా బరిలోకి దిగారు. బిజెపి అభ్యర్థి సంజరు కాకా పాటిల్‌పై విజయం సాధించారు. సీట్ల ఒప్పందానికి ముందే శివసేన వర్గానికి చెందిన ఉద్ధవ్ థాకరే సాంగ్లీ నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పలుమార్లు ఉద్ధవ్ థాకరేను కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విశాల్ పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో నేత పప్పుయాదవ్ కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలపనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు పప్పు యాదవ్ తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. అయితే సీట్ల ఒప్పందంలో భాగంగా పూర్ణియా సీటు ఆర్‌జెడికి కేటాయించారు. దీంతో పప్పు యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.

## వైకాపాకు తొలి దెబ్బ

### పార్టీని వీడిని రావెల కిశోర్ బాబు

**అమరావతి,జూన్7(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి రావెల కిశోర్ బాబుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు పార్టీ అధినేత జగన్‌కు రాజీనామా లేఖ పంపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజ్యాధికారం వైసీపీతోనే సాధ్యమని పార్టీలో చేరానని, అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీని ప్రజలు తిరస్కరించారని అందులో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసేందుకు వైసీపీని వీడుతున్నట్లు వెల్లడించారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని కూటమికి చారిత్రక విజయం సాధించిపెట్టారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా సమర్ధవంతంగా పనిచేసి పేద ప్రజలకు సేవచేశానని తెలిపారు. దురదృష్టవశాత్తూ కొన్ని కారణాల వల్ల టీడీపీలో కొనసాగలేకపోయానని చెప్పారు. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం లభిస్తుందని విశ్వస్తున్నాని తెలిపారు. రావెల కిశోర్ బాబు బ్యూరోక్రాట్, పదవి వదిలి 2014 అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు హయాంలో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2019లో టీడీపీ ఓడిపోవడంతో వైసీపీలో చేరారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏపీ వ్యవహారాలను కొద్దిరోజులు చూశారు. అంతలో మళ్లీ వైసీపీకి వచ్చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. దాంతో పార్టీకి రావెల కిశోర్ బాబు రాజీనామా చేశారు.

# తెలంగాణలో నైరుతి ప్రభావంతో వర్షాలు

### పలుచోట్ల పిడుగుపాటు..9మంది మృత్యువాత



**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుకు 9మంది మృతి చెందారు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలకు ఒక్క మెదక్ జిల్లాలోనే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నైరుతి రుతు పవనాల ప్రభావంతో?. తెలంగాణ మొత్తం మీద ఉరుములు పిడుగులతో కూడిన వానలు పడటంతో, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పిడుగుపాటుతో నలుగురు మరణించారు. మెదక్ జిల్లా హవేళిఘన్‌పూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామానికి చెందిన శేట్టిబోయిన సిద్దయ్య (51), వొడంగుల నందు (22) దగ్గరలోని అడవిలోకి బుధవారం సాయంత్రం పొయ్యిల కట్టెలు తేవడానికి వెళ్లారు. వారి ఇద్దరి మీద పిడుగు పడటంతో, ఇద్దరూ కూడా అక్కడికక్కడే మరణించారు. గ్రామస్థులు ఎంత వెతికినా బుధవారం రాత్రి వరకు వారి ఆచూకీ దొరక లేదు. గురువారం ఉదయం గ్రామస్తులంతా కలిసి వెతకగా, సిద్దయ్య, నందు ఇద్దరు కూడా విగతజీవులుగా అడవిలో ఉన్న చిన్న గుట్ట పైన కనిపించారు. మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండలంలోని పీర్లతండాకి చెందిన దలావత్ గెమ్యా నాయక్ (55), తన గ్రామా శివారున పొలంలో పనిచేస్తుండగా ఉడుములు పిడుగులతో భారీ వర్షం పడటంతో, తడవకుండా ఉండటానికి చెట్టు కిందికి పరిగెత్తాడు. చెట్టు మీద పిడుగు పడటంతో, గెమ్యా నాయక్ అక్కడిక్కక్కడే మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో రైతు కూలి మరణించాడు. పక్కనే ఉన్న కర్నాటకకు చెందిన బిల్లిపురం గోపాల్ (40), కోహిర్ గ్రామంలో కూలికి వచ్చాడు. తాను పొలంలో పనిచేస్తుండగా, ఉరుములు పిడుగులతో కూడిన భారీ వర్షం రావటంతో, తాను చెట్టు కిందికి పరిగెత్తుతుండగా పిడుగుపడి అక్కడిక్కక్కడే మరణించాడు. పొట్టకూటి కోసం కూలికి వచ్చిన వ్యక్తి, పిడుగుపడి మరణించడంతో కుటుంబం విషాదంలో మునిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లలో నలుగురు చనిపోగా, నాగర్ కర్నూల్ జిల్లాలో మరొకరు మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి చెందిన భార్యాభర్తలు, అనక సంతోష్ (26), భార్య స్వప్న (22) తమ గ్రామమమైన డొంకర్ గాం శివారులో వారి పొలములో పనిచేస్తుండగా వారిపై పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన మూడరపు ప్రవీణ్ (26) పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఇదే జిల్లా తానూరు మండలం ఎల్వత్ కి చెందిన మాగీర్వాడ్ శ్రీ (13) అనే అబ్బాయి కూడా మృతి చెందాడు. నాగర్ కర్నూల్ జిల్లాలో వెల్దండ గ్రామంలోని దిల్వార్పూర్ కు చెందిన జంగమ్మ (40) తన భర్త కృష్ణయ్య, తల్లి జంగిలి ఈదమ్మతో కలిసి వారి పొలంలో పత్తి విత్తనాలు పెడుతుండంగా, వారి పై పిడుగుపడి జంగమ్మ అక్కడిక్కడే మృతి చెందింది. కృష్ణయ్య, ఈదమ్మ కూడా తీవ్ర గాయాలతో, అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.

# ఓడినా తిరుపతి ప్రజల సేవలో ఉంటా

### మాజీ ఎంపి, బిజెపి నేత వరప్రసాద్

**తిరుపతి,జూన్7(నిఘా న్యూస్):** ఓటమి చెందినా తన వంతుగా తిరుపతి పార్లమెంటు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ నేత, మాజీ ఎంపీ వరప్రసాద్ అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని వరప్రసాద్ అన్నారు. చాలా తక్కువ మెజారిటీతో ఓడిపోయానన్నారు. తాను ఎంపీగా ఉండగా.. జగన్ తన సలహాలు పాటించారని బీజేపీ నేత, మాజీ ఎంపీ వరప్రసాద్ తెలిపారు. సీఎంగా గెలుచిన తరువాత జగన్ బాగా మారిపోయారన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ధనంజయరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల మిథున్ రెడ్డి వల్లనే వైసీపీని వీడాల్సి వచ్చిందన్నారు. వైసీపీలో సొంత పార్టీ వారిపై కేసులు పెట్టించిన ఘనత సజ్జలదేనని పేర్కొన్నారు. సిలికా, ఇసుకా అక్రమ రవాణాను అడ్డు కోవడం వారికి తప్పుగా కన్పించిందని వరప్రసాద్ తెలిపారు. రిటైర్ ఐఏఎస్ అధికారిగా తనకు పాలనపై అవగాహన ఉందన్నారు. అక్రమాలను అడ్డుకున్న కారణంగా వైసీపీలో టిక్కెట్ దక్కుతుందని భావించలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలని చంద్రబాబు, మోదీ ఆలోచనలు నచ్చి బీజేపీలో చేరి టికెట్ పొందానని వరప్రసాద్ వెల్లడించారు. సహజ వనరులు దోచుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి, మిథున్ రెడ్డిలపై జగన్‌కు పిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకులేదన్నారు. వెనకబడిన వర్గాల అభిప్రాయాలను గౌరవించే స్వభావమే జగన్‌కు లేదన్నారు. జగన్ కోటరీలోని ఐదారుగురు రెడ్ల వలనే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందన్నారు. గతంలో జగన్, విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డిలకి సలహాలు ఇచ్చినా పెడచెవిన పెట్టారని వరప్రసాద్ అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు.. మంచి మనిషిగా బయటికి వచ్చినప్పుడు స్వార్థ పరుడిగా వ్యవహరించారన్నారు. గడచిన 5సంవత్సరాలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని.. నియంతృత్వం, అరాచక పాలన నుంచి కాపాడుకోవడానికి బీజేపీలో చేరానన్నారు. దీనిని అంతం చేయడానికి ముందుకు వచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ని అభినందిస్తున్నానని తెలిపారు. ఏ ఒక్క సామాజిక వర్గానికి కూడా మోదీ, బీజేపీ అన్యాయం చేయలేదన్నారు. తిరుపతిలో తాను గత 15 సంవత్సరాల్లో పలు అభివృద్ధి పనులు చేశానని వెల్లడించారు. ఏపీకి ప్రత్యేక హోదాను ప్రభుత్వం పరిశీలిస్తుందని వరప్రసాద్ తెలిపారు.

# కులగణన చేయాలని మోడీని కోరుతా

### అవసరమైతే ఢిల్లీ వెల్లి ప్రధానిని కలుస్తా

### మాజీ ఎంపి విహెచ్ వెల్లడి

**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** కులగణన చేపట్టాలని ప్రధాని మోడీని కోరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు అన్నారు. ఈ మేరకు ఢిల్లీకి వెళ్లి మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి కులగణన చేయాలని డిమాండ్ చేస్తానని వి.హనుమంతరావు అన్నారు. కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ గెలవడంతో మరోసారి మోదీకి ప్రజలు అవకాశం ఇచ్చారని.. ఓటర్ల తీర్పును గౌరవిస్తామన్నారు. మోదీ ఓబీసీ ప్రధాని కానీ బడుగు బలహీనర్గాల సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. రిజర్వేషన్‌లో 50 శాతం సిలింగ్ ఎత్తివేస్తామని అన్నారన్నారు. ఈరోజు ఎన్డీఏ కూటమి కీ రోల్‌లో జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని చెప్పారు. మోదీ వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీహార్‌లో నితీష్ కులగణన చేస్తే 67 శాతం రిజర్వేషన్ బీసీలకు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఆలోచనను మోదీ కొనసాగించాలని కోరారు. ఓబీసీ కన్వీనర్‌గా తాను ఉండి రిజర్వేషన్ పెంచాలని మోదీని గతంలో కోరానని గుర్తుచేశారు. ఐఐటీలో కూడా రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని.. బిల్ పాస్ అయిందని తెలిపారు. మాండల్ కమిషన్ వచ్చింది కానీ బీసీలు చట్ట సభల్లో డబుల్ డిజిట్ కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నితీష్, చంద్రబాబులు కూడా అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలని మోదీని కోరాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు అవుతున్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలో కులగణన తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే.. బీసీలకు మేలు జరుగుతుందని.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కొంత ఆలస్యమైన కులగణన తర్వాతే రాష్ట్రంలో ఎన్నికలు పెట్టాలని కోరారు. అసెంబ్లీలో కులగణన బిల్లు పాస్ చేయించిన వెంటనే కులగణనను అమల్లోకి తీసుకురావాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌లు మోదీకి వేంకటేశ్వర స్వామి విగ్రహం అందజేశారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీని మోదీ ఇచ్చారని.. దానిని పట్టుబట్టి అమలు చేయించాలని కోరారు. మూడోసారి ఓబీసీ ప్రధానిగా మోదీ అవుతున్నారు కాబట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు.. సెన్సెక్స్ మీద ప్రభావం చూపాయని హనుమంతరావు పేర్కొన్నారు.

## వైసిపి కవ్వింపు చర్యలపై బాబు ఆరా

### అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు హితవు

**అమరావతి,జూన్7(నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడక్కడా జరుగుతున్న కవ్వింపు చర్యలు, దాడులపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. కొన్ని చోట్ల వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ఘర్షణల విషయంపై ఆయన పార్టీ నేతల ద్వారా సమాచారం తెప్పించుకున్నారు. కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ క్యాడర్‌కు చంద్రబాబు సూచించారు. నాయకులు సైతం అలెర్ట్ గా ఉండి?.ఎటువంటి దాడులు, ప్రతి దాడులు జరగకుండా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆదేశించారు. ఈ విషయంలో పార్టీ క్యాడర్ పూర్తి సంయమనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇతరులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా పూర్తి సంయమనం పాటించాలని అన్నారు. పోలీసు అధికారులు సైతం శాంతి భద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## 21 వరకు కవిత జ్యుడిషయల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్7(నిఘా న్యూస్):** ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు జ్యుడీషియల్ కస్టడీ కోరుతూ శుక్రవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దీంతో మరోసారి కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 21 వరకు రౌస్ అవెన్యూ కోర్టు కవితకు కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనున్నది. సీబీఐ కేసులో కవితపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు విచారణకు తీసుకున్నది. తాను చదువుకోవడానికి కొత్తగా 9 పుస్తకాలు కావాలని కోర్టును కవిత కోరింది. కవిత అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది.

# ఎన్‌డిఎల భేటీలో జయంత్‌కు అవమానం

- వేదికపై సీటు లేకుండా చేశారని కాంగ్రెస్, ఎస్పీ విమర్శలు
- తమకు ఎలాంటి ఆక్షేపణ లేదని తిప్పికొట్టిన ఆర్‌ఎల్‌డి

**లక్నో,జూన్7(నిఘా న్యూస్):** ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్ చౌదరిని బీజేపీ అవమానంచిందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ ఆరోపించాయి. ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో వేదికపై కాకుండా ఎంపీల పక్కన ఆయనను కూర్చొపెట్టారని విమర్శించాయి. అయితే ఈ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ..తమకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆర్ఎల్డీ బదులిచ్చింది. శుక్రవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని మోదీతోపాటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీ(యూ) అధినేత నితీష్ కుమార్, ఎల్‌జేపీ(ఆర్) అధినేత చిరాగ్ పాశ్వాన్ వంటి ఎన్డీయే భాగస్వామ్య పార్టీల నేతలు వేదికపై ఆశీనులయ్యారు. కాగా, ఆర్ఎల్డీ చీఫ్ జయంత్ చౌదరి ఎంపీల పక్కన బెంచీపై కూర్చొన్న ఫొటోను ఎస్పీ పోస్ట్ చేసింది. 'గొప్ప రైతు నాయకుడు చౌదరి సాహెబ్ మనవడు అయిన నాయకుడ్ని (జయంత్ చౌదరి) వేదికపై కూర్చోబెట్టకపోవడం అవమానకరం. రైతులను ఉగ్రవాదులు, ద్రోహులు అని పిలుస్తున్న పార్టీ బీజేపీ. రైతుల గౌరవం, తన ఆత్మగౌరవం గురించి జయంత్ చౌదరి ఆందోళన చెందితే ఈ అవమానాన్ని సహించకూడదు' అని ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్ ట్వీట్ చేశారు. తమ పార్టీలో చాలా గౌరవం ఉన్న జయంత్ చౌదరి ఇండియా బ్లాక్‌కు తిరిగి రావాలని ఆయన ఆహ్వానించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ కూడా బీజేపీపై మండిపడ్డారు. మిత్రపక్షాలను బీజేపీ అవమానిస్తుంది, అగౌరవపరుస్తుంది అని ఆరోపించారు. బీజేపీలోకి ఎవరు



వెళ్లినా వారి పరిస్థితి ఇదేనని విమర్శించారు. కాగా, ఎస్పీ, కాంగ్రెస్ విమర్శలపై ఆర్ఎల్‌డీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ స్పందించారు. వేదికపై కూర్చున్నా, కింద కూర్చొన్నా పెద్ద విషయం కాదని అన్నారు. భారత కూటమి తమకు ఎప్పుడు గౌరవం ఇచ్చింది అని ప్రశ్నించారు. 'విశాల దృక్పథంతో రాజకీయాలు చేయాలి. చిన్న చిన్న విషయాల గురించి ఆలోచించకూడదు. ఎన్డీయేలో ఆర్ఎల్డీ ప్రధాన భాగస్వామ్య పార్టీ. దానితోనే ఉంటుంది' అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రెండు లోక్‌సభ సీట్లను ఆర్ఎల్డీ గెలుచుకుంది.

## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్

### రాష్ట్ర వ్యవహారాలపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచన



**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. శనివారం ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారు.

## ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా రాష్ట్రం

### రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి

### ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా మేధోమథనం జరుగనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నారు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తి థాయ్‌లాండ్‌తో సమానమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమది రైతు అనుకూల ప్రభుత్వమని చెప్పారు. వ్యవసాయానికి అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధరకు సేకరిస్తున్నదని వెల్లడించారు. వివిధ పథకాల కింద పోషికాహారం పోర్టిఫికేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3 వేల అత్యాధునిక రైస్ మిల్లులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో నీటిపారుదల వనరులు పెరుగుతున్నాయని తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏక్తాకపూర్

**తిరుమల,జూన్7(నిఘా న్యూస్):** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని బాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఏక్తా కపూర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో తితిదే అధికారులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల ఏక్తాకపూర్ సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

## వాసుదేవరెడ్డి ఇంట్లో సిఐడి సోదాలు

**అమరావతి,జూన్7(నిఘా న్యూస్):** ఏపీ బెవరేజెస్ ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి నివాసంలో సీఐడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని వాసుదేవరెడ్డి నివాసంలో ఉదయం నుంచి సోదాలు జరుగుతున్నాయి. జగన్ హయాంలో మద్యం దోపిడీ పర్వాన్ని ముందుండి నడిపించారని ఆరోపణలు వెల్లువెత్తడంతో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వైసీపీకి కరడుగట్టిన మద్దతుదారుగా వాసుదేవరెడ్డి పని చేశారు. వైసీపీకి అనుచిత లబ్ది కలిగించేలా భారీ ఎత్తున మద్యం సరఫరా చేశారని ఫిర్యాదులు అందాయి. నూతన మద్యం విధానం పేరుతో వైసీపీ నేతలకు లబ్ది కలిగేలా పనిచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీలో జే-బ్రాండ్ మద్యం తీసుకురావడంలో వాసుదేవరెడ్డిది కీలకపాత్ర. డిస్టిలరీలన్నీ అనధికారికంగా వైసీపీ నేతల చేతుల్లోకి వెళ్లడంలో వాసుదేవరెడ్డిది కీలకపాత్ర. జే-బ్రాండ్ మద్యం ప్రభుత్వ దుకాణాల్లో అమ్మించిన ఘనత వాసుదేవరెడ్డిదేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## డేటింగ్ యాప్‌తో యువకులకు మస్కా

### పబ్ యజామానులతో కలసి యువతుల మోసం

### ఓ యువకుడికి గంటలో 40 వేల బిల్లు వేయించి పరార్

**హైదరాబాద్,జూన్7(నిఘా న్యూస్):** డేటింగ్ యాప్‌తో పరిచయం పెంచుకుని నయా మోసాలకు తెగబడుతున్నారు. ఇదంతా యువతి, పబ్ యజమానులు కలిసి ఆడుతున్న నాటకంగా గుర్తించారు. ఓ డేటింగ్ యాప్‌లో పరిచయమవుతున్న యువతులు.. హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి యువకులను తీసుకెళ్లి వేలకువేలు బిల్లు చేసి ఉడాయిస్తున్నారు. ఇలా యువ బిజినెస్ మేన్‌కు తగులుకున్న రితిక అనే యువతి గంటలో రూ.40 వేల బిల్లు చేసి కనిపించకుండా జారుకుంది. ఆ పబ్ వాళ్లు ఆ డబ్బంతా కట్టాలంటూ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు?! ఇప్పటివరకూ 8మంది బాధితులు వెలుగులోకి వచ్చారు..! టిండర్, బంబుల్ అనే డేటింగ్ స్కాం నగరంలో వెలుగుచూసింది. ఈ యాప్ ద్వారా పరిచయమవుతున్న యువతులు.. వెంటనే కలుద్దాం అంటూ.. వాట్సాప్ ద్వారా యువకులకు మెసేజ్ పెడుతున్నారు. ఆ యువకులను హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి తీసుకెళుతున్నారు. ఆ పబ్‌లో ఖరీదైన మద్యం, ఇతర ఆహార పదార్థాలు ఆర్డర్ చేసి యువతులు కనిపించకుండా నెమ్మదిగా జారుకుంటున్నారు. గంటలో రూ.40 వేల బిల్లు చూసి యువకులు ఖంగుతింటున్నారు. ఆ డబ్బంతా కట్టాలంటూ పబ్ నిర్వాహకులు ఆ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికి 8మంది బాధితులుగా మారినట్లు తెలుస్తుంది. అయితే పబ్ నిర్వాహకులు, యువతులు కలిసి ఈ స్కాంకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. తాము కూడా బాధితులమేనంటూ పలువురు ముందుకు వస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకూ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# ఇంట్లో ఉంటే దోమల.. బయటకు వస్తే పాముల.. భయం

## వర్షం కురిస్తే గోల్డెన్ పార్క్ జలమయం




**షాద్‌నగర్, జూన్ 7 (నిఘా న్యూస్):** ఏనగరంలోనైనా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు దిగువ ప్రాంతాలకు వస్తుంది. అలాంటప్పుడు దిగువ ప్రాంతాల్లో ఎక్కడెక్కడ వర్షం నీరు చేరుతుందో, ఎక్కడ ఇళ్ల మధ్యకు వస్తుందో, వాటిని అంచనా వేసి నీటి కాలువలు నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే మున్సిపాలిటీ ప్రథమ కర్తవ్యం. మౌలిక సదుపాయాలు కల్పించిన నాడే పరిపాలన మంచిగా సాగుతోంది. కానీ ఇక్కడ మాత్రం ఎక్కడి పనులు అక్కడే యథా రాజా తథా ప్రజా అన్నట్టు పరిస్థితులు మారుతున్నాయి. పూర్వం జానంపేట ప్రస్తుత ఫరుక్ నగర్ లోని రాజుల కాలం నాటి నిర్మించిన కల్వర్టు అదే విధంగా సీఎస్కే వెంచర్ నిర్వాహకులు నిర్మించిన మరో కాలువ తప్ప ఇక్కడ అప్పటి గ్రామపంచాయతీ కానీ మున్సిపాలిటీ కానీ ఒక్క కల్వర్టు ఏర్పాటు చేయలేక పోవడం దురదృష్టకరం. మున్సిపాలిటీలో నిధులు లేవా? అంటే బ్రహ్మాండంగా ఉన్నాయి. అదేవిధంగా ఇళ్ల ఇతర సముదాయాలు ఇతర వనరుల ద్వారా పన్నులు వసూలు చేసుకోవడంలో మన మున్సిపాలిటీ ముందంజలోనే ఉంది. అవార్డులు కూడా ఈ మధ్య కాలంలో స్వీకరించింది. మరి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏం మాయ రోగం..? అంటూ స్థానికులు శాపనార్థాలు పెడుతున్నారు. స్థానిక గోల్డెన్ పార్క్ లో చిన్నపాటి వర్షానికి వర్షం నీరు వెళ్లే మార్గం సరిగ్గా లేక గోల్డెన్ పార్కులో ఇలా ఇళ్ల మధ్య పెద్ద కుంటలా మారి నీరు నిలిచింది. ఇళ్లలో ఉన్నవారు ఈ నీళ్లలో బయటికి రాలేని ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. గతంలో పదో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రావణి పలు సందర్భాల్లో మున్సిపాలిటీ అధికారులకు చెప్పినా, కౌన్సిల్ సమావేశంలో దరఖాస్తులు చేసినా అటుపాలక వర్గం గానీ ఇటు అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఎప్పుడో ఆజమల్లేఖాన్ నిర్మించిన చిన్నపాటి కల్వర్టు అదే ప్రస్తుతం ఇక్కడ గతి అయ్యింది. అదేవిధంగా కాలువ మాత్రం సీఎస్కే నిర్వాహకులు కట్టారు మునిసిపాలిటీ మాత్రం ఏనాడు పట్టించుకోలేదు. అసలు పాలకులకు పట్టణంలో ఎక్కడెక్కడ ఏ మౌలిక అవసరాలు ఉన్నాయో తెలుసో తెలియదో కూడా అర్థం కావడం లేదు. సమస్య వచ్చినప్పుడు వచ్చి చూసి వెళ్లడం ఆ తర్వాత నాన్చడం ఇది రివాజ్ గా మారింది. నిర్లక్ష్యం నీడలో మున్సిపాలిటీ ఎందుకు ఉందో అర్థం కాని పరిస్థితి. నిధులు ఉన్నా ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అక్కడ నివసిస్తున్న ఫరీద్ అనే యువకుడు వాపోయారు. అదేవిధంగా గతంలో పలుమార్లు ఈ విషయాన్ని మున్సిపాలిటీ దృష్టికి తీసుకొచ్చామని మైనార్టీ నేత జమృత్ ఖాన్ కూడా తెలిపారు.

### కల్వర్టు నిర్మాణానికి కృషి : మున్సిపల్ కమిషనర్

గోల్డెన్ పార్క్ వద్ద పరిస్థితిని శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న పరిశీలించారు. మున్సిపాలిటీకీ స్థానికులు సమాచారం అందజేయడంతో ఆయన సంఘటన స్థలానికి వచ్చారు. వర్షం నీరు ఎగువ ప్రాంతాల నుండి దిగువ ప్రాంతానికి వస్తున్న సందర్భంగా ఈ నీరు బొబ్బిలి చెరువులోకి వెళ్తుందని తెలిపారు. వర్షం నీరు నిలవడంతో వారం రోజులపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఒక వైపు దోమలు మరోవైపు పాములు ఇళ్లలోకి వస్తున్నాయని ఈ సమస్య నుండి తమను ఆదుకోవాలని జమృద్ ఖాన్ సూచించారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంకన్న ఏఈ రాయుడుతో మాట్లాడారు. ఇక్కడ కల్వర్టు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కిందిస్థాయి సిబ్బందికి సూచించారు.

# అర్హతకు మించి వైద్యం చేసిన ఆర్ఎంపి

- వైద్యం వికటించి ఆర్థికంగా నష్టపోయిన బాధితుడు
- ఆర్ఎంపి క్లినిక్ ను సీజ్ చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి



**తాండూరు, జూన్7 (నిఘా న్యూస్):** ఎటువంటి అర్హతలు లేకున్నా డాక్టర్లుగ చలామణి అవుతున్న ఆర్ఎంపీల ఆగడాలు శృతి మించుతున్నాయి. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఏకంగా క్లినిక్ లలో బెడ్ లను ఏర్పాటు చేసి అవసరం లేకున్నా కానీ రోగులకు సెలైన్ సీసాలు (బాటిల్స్) ఎక్కించి, తెలిసి తెలియని ఔషధాలు, సూదులు ఇచ్చి అమాయక ప్రజలను ఆర్థికంగా నష్టం చేస్తున్నారు. దీనికి నిదర్శనం. పెద్దెముల్ మండల పరిధిలోని ముంబపూర్ గ్రామంలో రాయలసీమ వాసి అయిన శ్రీనివాస్ ఆర్ఎంపీ క్లినిక్‌ను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం రాయలసీమ వాసి అయినా శ్రీనివాస్ గత ఆరు సంవత్సరాల నుండి ముంబపూర్ గ్రామంలో క్లినిక్‌ను ఏర్పాటు చేసుకుని ఆర్ఎంపీల నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లో మంచాలు ఏర్పాటు చేసుకుని రోగులకు సెలైన్ లు ఎక్కిస్తున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు రూపాయలు లక్షల్లో ఖరీదైన మాత్రలు, ఔషధాలు క్లినిక్ లో ఉంచారని వెల్లడించారు. అయితే గత కొన్ని రోజుల క్రితం చైతన్య నగరి గ్రామానికి చెందిన అంజిలప్ప (45) కాలి మెడిమకు నొప్పి రావడంతో శ్రీనివాస్ ఆర్ఎంపి క్లినిక్ ను సందర్శించగా ప్రాథమిక వైద్యం అందించి సంబంధిత డాక్టర్ల దగ్గరికి రోగికి పంపించకుండా, తానే ఎముకల వైద్య నిపునుడిగా అవతారం ఎత్తి కాలి మెడిమకు రెండుసార్లు సూదిలివ్వడంతో అంజిలప్పకు వైద్యం వికటించి మెడిమ కాళ్ళ నొప్పి తీవ్రత అధికం కావడంతో తాండూరు పట్టణ కేంద్రంలోని ఎముకల వైద్య నిపుణుడికి సంప్రదించగ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం వికటించిందని తెలిపారని స్పష్టం చేశారు. అంజిలప్పకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

దీంతో ఆర్థిక నష్టం పొందిన బాధితుడు అంజిలప్ప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ కు ఫిర్యాదు చేయగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆదేశాల మేరకు తాము అనగ జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ డెమో శ్రీనివాస్ తో కలిసి ఆర్ఎంపీ క్లినిక్ ను సందర్శించి, క్లినిక్ లో ఉన్న ఔషధాలను నిల్వను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. క్లినిక్ ను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఫిర్యాదులో అంజిలప్ప మెరుగైన వైద్యం కోసం 50 వేలు ఖర్చు అవుతుందని తెలిపారని పేర్కొన్నారు. ఆర్ఎంపి శ్రీనివాస్ పై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఈనెల 10న... ఉపాధి హామీపై రాష్ట్రస్థాయి సదస్సు



**వలిగొండ, జూన్ 7(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ పట్టణ కేంద్రంలో ఉపాధి హామీ చట్ట రక్షణ కోరుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేక పోరాటాల ద్వారా ఏర్పడిందని అలాంటి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలను చేస్తుందన్నారు చట్ట రక్షణ కోసం, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు మంత్రి సీతక్క, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు శివ దాసన్ అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ముఖ్య వక్తలుగా హాజరవుతారని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో గతంలో ఉన్న పద్ధతులను తీసివేస్తూ నూతన పద్ధతులను అవలంబిస్తూ కూలీలు పనులకు రాకుండా కొర్రీలు పెడుతున్నది రెండు పూటలా ఫోటోలు అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని వేధింపులకు గురిచేస్తుంది. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్ లో ఉంచడంతో కూలీలు తగ్గడం వల్ల చట్టాన్ని రద్దు చేయాలని దురుద్దేశంతో ప్రభుత్వం ఉన్నది రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి 200 పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ సదస్సులో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచందర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కందగట్ల సాయి రెడ్డి, కొండూరి సత్తయ్య గండికోట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**డోర్నకల్ జూన్ 7( నిఘా న్యూస్):** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విధంగా రెండు తెలంగు రాష్ట్రాల కబడ్డీ టోర్నమెంట్ను నిర్వహించటం సంతోషకరమని పోటీ తత్వంతో ఇరు జట్లు స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకొని గెలుచుకోవాలని డోర్నకల్ సీఐ బంధం ఉపేంద్ర రావు అన్నారు. శుక్రవారం మండలం లోని గొల్లచర్ల గ్రామంలో ఖాజా భాయ్ మెమోరియల్ ఆంధ్ర తెలంగాణా,రెండు రాష్ట్రాల కబడ్డీ టోర్నమెంట్ ని రిబ్బన్ కట్ చేసి సిఐ బందం ఉంపేందర్ రావు, ప్రారంబించారు. క్రీడాకారులకు పరిచయం అనంతరం కబడ్డీ కూతకి వెళ్లి ఆటగాళ్లను ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న క్రీడలను ప్రోత్సహించాలి. ఈ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించిన కమిటీకి సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు. గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన జట్టు మరో టోర్నమెంట్ లో విజయం కోసం ప్రయత్నించాలని, గెలుపొందిన జట్టు ఉత్సాహంగా ముందుకు సాగాలని కోరారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా స్నేహ పూర్వకమైన వాతావరణంలో టోర్నమెంట్ విజయవంతం కావాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు భీమన బోయిన సంతోష్, మద్ది వెంకటరెడ్డి సంద వీరన్న, గంధ శ్రీనివాస్, కొడవల యాదగిరి, గొర్ల సత్యనారాయణ రెడ్డి, చే రెడ్డి బిక్షం రెడ్డి గొర్ల సత్తిరెడ్డి మేకపోతుల శ్రీనివాస్ కళ్లెం సతీష్ కుమార్ గౌడ్ లాలు నాయక్, పగిడి పాల వెంకన్న చెరెడ్డి సమ్మిరెడ్డి గంధసిరి ఉపేందర్ రామన బోయిన రాజు పెంటిక వెంకట్ రాములు. సూరబోయిన. శ్రీనివాస్. నిమ్మన గొట్టి నాగభూషణం. భీమనబోయిన మల్లయ్య కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.

### అమ్మకు అండగా నిలిచి...

# ఇంట్లోకి పంపించిన అధికారులు



**ఉప్పల్, జూన్ 7 (నిఘా న్యూస్):** కన్న కొడుకు ఆదరణ కరవైన మాతృమూర్తి వంగరి రమా దేవికి ప్రభుత్వ శాఖల అధికారులు బాసటగా నిలిచారు. పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు కలిసి ఆ అమ్మకు అండగా నిలిచి ఎట్టకేలకు శుక్రవారం తాళాలు పగలగొట్టించి ఇంట్లో చేర్చారు. ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై నెహ్రూ తన సిబ్బందితో వెళ్లి ఆమెతో తాళాలు పగుల గొట్టించి ఇంట్లోకి పంపించారు. ఉప్పల్ సర్కిల్లోని చిలుకానగర్‌లో రమాదేవికి చెందిన ఇంటిని ఆక్రమించి ఆమె కుమారుడు శివ శంకర్ పాఠశాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై ఆర్టీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ వాణిరెడ్డి శుక్రవారం తన సిబ్బందిని పంపించి వృద్ధురాలిని ఇంటికి పంపించారు. అక్కడ కుమారుడు నిర్వహిస్తున్న పాఠశాలను వెంటనే ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇప్పటికే ఈ విషయంలో విద్యాశాఖ అధికారి స్పందించి, ఖాళీ చేయాలని ఉత్తర్వులు జారీచేశారు. రోడ్డున పడిన మాతృమూర్తికి అధికారులు వెన్నుదన్నుగా నిలవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# హెూమియోపతి ఆసుపత్రిలో ప్రమాదం

### జనరల్ వార్డులో పెచ్చులూడిన స్లాబ్
### పీజీ విద్యార్థి మరో నర్సుకు గాయాలు
### ఆసుపత్రి నిర్వహణపై విమర్శలు



**రామంతపూర్, జూన్ 7(నిఘా న్యూస్):** ఉప్పల్ రామంతాపూర్‌లోని ప్రభుత్వ హెూమియోపతి హాస్పిటల్ లోని ఇన్ పేషంట్ మేల్ వార్డ్ లో అకస్మాత్తుగా స్లాబ్ సీలింగ్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఒక పీజీ విద్యార్థిని స్నేహిత, అక్కడే పనిచేస్తున్న హెడ్ నర్సు మీద పడటంతో పీజీ విద్యార్థినికి తలపై గాయం అయింది. వెంటనే స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. అలాగే హెడ్ నర్సు సునీతకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రస్తుతానికి ఇద్దరికీ ఎలాంటి ప్రమాదం లేదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వార్డులను మరమ్మత్తులు చేయాలని రోగుల బంధువులు విజ్ఞప్తి చేశారు.

# మాస్టర్ చెఫ్ తెలుగు ఫైనల్ కు జస్వీన్ కౌర్



**హైదరాబాద్, జూన్ 7 (నిఘా న్యూస్):** మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ఆహార పోటీ ప్రదర్శన ముగింపు దశకు చేరుకుందని మాస్టర్ చెఫ్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చివరి వారంలో మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు టైటిల్ కోసం ఐదుగురు నైపుణ్యం కలిగిన హెూమ్ కుక్‌లు పోటీ పడనున్నారని చెప్పారు. ఈ ఫైనలిస్టులలో టాప్-5లో విజయవాడలో నివసిస్తున్న పంజాబీ కుటుంబానికి చెందిన 22 ఏళ్ల బేకింగ్ విజ్ జస్వీన్ కౌర్ ఉన్నారని తెలిపారు. బేకింగ్ పట్ల అభిరుచి గల జస్వీన్ సవాళ్లను స్వీకరించే సామర్థ్యంతో ప్రతి వంటకాన్ని తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. జస్వీన్ అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఆమె పట్టుదలకు, ఆమె కుటుంబ ప్రోత్సాహానికి నిదర్శనం అన్నారు.

# మూగజీవాలను అక్రమ రవాణా చేస్తే చర్యలు

### జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి



**వనపర్తి, జూన్ 7(నిఘా న్యూస్):** అనుమతి లేకుండా మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి హెచ్చరించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల గుండా పశువులను అక్రమ రవాణాను కట్టడి చేయడానికి జిల్లాలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అక్రమంగా పశువులు తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని, ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకొని గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ లను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గోపాల్ పేట మండలంలోని బుద్ధారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.

# మోదీ ఏకఛత్రాధి పత్యాన్ని జనం తిరస్కరించారు

- విద్వేష పూరిత రాజకీయాలకు ప్రజలు చెక్ పెట్టారు
- సొంత బలం లేకుండా అధికారంలోకి వస్తున్న బిజెపి
- అయోధ్యలో ఓటమి వారణాసిలో మెజారిటీ తగ్గింది
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**కడప, జూన్ 7 (నిఘా న్యూస్):** సిపిఎం జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), కడప జిల్లా కమిటీ కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్.సుబ్బమ్మ, బి.మనోహర్, ఏ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసుల రెడ్డి, వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి సంయుక్తంగా 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత విపక్షాల ఇద్దరు సీఎంలను బిజెపి అరెస్టు చేయించిన, రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిన, భావోద్వేగ ప్రసంగాలు చేసిన, సిబిఐ, ఈడీలను అడ్డుపెట్టుకొని విపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేసిన, బిజెపి ప్రకటించిన 400 ఎం.పీ. సీట్లను సాధించలేక పోయిందని, 240 సీట్లకు పరిమితమైందని, బిజెపి మోడీ బ్రాండ్ విద్వేషపూరిత రాజకీయాలకు దేశ ప్రజలు చెక్ పెట్టారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్నే మార్చేస్తాం, రిజర్వేషన్లు రద్దు చేస్తాం, మహిళలు, దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తాం అన్న బిజెపి ఎంపీలకు, కేంద్ర మంత్రులకు ఓటమి తప్ప లేదన్నారు. మోదీ ఏకచత్రాధి పత్యాన్ని జనం తిరస్కరించారన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపికి 543 కి, 303 ఎం.పీ. సీట్లు రాగా, 2024 ఎన్నికల్లో సిట్టింగ్ 63ఎంపీ సీట్లలో ప్రజలు ఓడించారన్నారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపికి సొంత బలం లేదన్నారు. అయోధ్యలో ఓటమి, వారణాసిలో మెజార్టీ తగ్గడం, బిజెపిని ప్రజలు తిరస్కరిస్తున్నారు. అన్నదానికి నిదర్శనం అన్నారు. దేశంలో పోలైన 64 కోట్ల ఓటర్లలో, "దేశంలోని మెజార్టీ ఓటర్లు బిజెపిని తిరస్కరించారన్నారు". బిజెపి 10 సంవత్సరాల పరిపాలనలో క్రోనిక్యాప్టిస్టులకు జాతి సంపదను దోచుపెట్టారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో సహజ వనరులు అన్ని ఆదాని, అంబానీలకు కట్టబెట్టారని, 10 లక్షల కోట్లు బ్యాంకుల ద్వారా లబ్ధి పొందిన ప్రజల సొమ్మును ధనికులకు రద్దు చేశారని, ఎల్.ఐ.సి, రైల్వే, రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు ప్రైవేటుపరం చేశారని, 18వ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓడుతుందని, ప్రజలు గెలుస్తారని అంటే 13 లక్షల కోట్ల విలువైన మధ్యతరగతి ప్రజల షేర్లు కోల్పోయేటట్లు బిజెపి అనుకూల పెట్టుబడి దారులు దేశ ప్రజలను నష్టపరిచారన్నారు. దీనిపై పార్లమెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ విచారణ జరిపి, ప్రజల షేర్లను నష్టపరిచిన కుంభకోణాన్ని వెలుగులోకి తీసి, బాధ్యులైన కంపెనీలను మూసి వేయాలని, వారి వల్ల నష్టపోయిన ప్రజల షేర్లు మొత్తాన్ని ప్రజలకు ఇప్పించాలని, బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని, బిజెపి అనుకూల కంపెనీల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధిత ప్రజలకు పంచి పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఆస్తమా వ్యాధికి నేడు ఉచితంగా మందు



**మేడ్చల్, జూన్ 7(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో నేడు ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆస్తమా వ్యాధితో బాధపడే వారికి ఉచితంగా మందును పంపిణీ చేయబడుతుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమంలో మూడు దశాబ్దాలకు పైగా మందును పంపిణీ చేస్తున్నామని ఈ మందును సేవించి అనేకమంది వ్యాధి నుండి విముక్తి పొందుతున్నారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com